

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

సోమవారం 04 మార్చి 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు “రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305


## లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో

# స్వీయ ఆత్మరక్షణపై శిక్షణ




ఏకకాలంలో పాల్గొన్న 11 వేల మంది విద్యార్థినులు, యువతులు

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు






**నిజామాబాద్, మార్చి 03 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర, నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినులతో పాటు వివిధ శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగినులు వేలాదిగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం రికార్డు సృష్టించింది. ఏక కాలంలో 11 వేల మంది వరకు శిక్షణలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్' లో చోటు

## నిండు జీవితానికి రెండు చుక్కలు



**సిరికొండ,మార్చ్ 03 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం సిరికొండ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బాడాల సంతోష్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలని లేనిపక్షంలో వికలాంగులను చేయవద్దని ఆయన కోరారు కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అరవింద సిహెచ్ఓ అనంతరావు ఏఎన్ఎం స్వరూప లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా మండలంలోని రావుట్ల గ్రామంలో వైస్ ఎంపీపీ తోటరాజ గంగయ్య పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.




## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలి.

### -ధర్పల్లి సి.ఐ. బిక్షపతి

**సిరికొండ,మార్చ్ 03 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ప్రణాళికబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని దర్పల్లి సి.ఐ. బి. బిక్షపతి అన్నారు. సత్యశోధక్ పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ధర్పల్లి సి.ఐ. బిక్షపతి ముఖ్యఅతిథిగా, సిరికొండ యస్.ఐ. జి. రమేష్ మరియు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి విశిష్ట అతిథులుగా విచ్చేయనైనది. సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సభాధ్యక్షతన

మిగతా2లో..

## అక్రమంగా రవా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**కోటగిరి, పోతంగల్, మార్చి 3, ప్రజా జ్యోతి,** పోతంగల్ మండలంలోని మంజీర పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 1 ట్రాక్టర్ను పోతాంగల్ వద్ద కోటగిరి ఎస్సై సందీప్ పోలీసులు పట్టుకొని తగు చర్య గురించి సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుమతి లేనిది ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు కేసులు కూడా నమోదు చేస్తామన్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం

### సిపిఐ ఆరోపణ



**కోటగిరి, మార్చి 3, ప్రజా జ్యోతి,** కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు దీనిని ఉద్దేశించి సిపిఐ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ దుబాస్ రాములు, కోటగిరి మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను దగా చేసిందని వారు విమర్శించారు రైతాంగం పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడంలో వైఫల్యం చెందిందని గిట్టుబాటు ధర కొరకు దేశ రాజధాని ఢిల్లీలో రైతులు ఉద్యమాలు నిర్వహిస్తుంటే రైతులపై ఉక్కు పాదం మోపడం సరైనది కాదని రైతులకు వ్యతిరేకంగా ఉన్న నల్ల చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ రంగాన్ని, బొగ్గు గనులను, బిఎస్ఎన్ఎల్, విమానం రంగాలను, భారతదేశ ఆస్తులను ప్రవేట్. పరం చేయడం, కార్పొరేట్. వ్యక్తులకు దార దత్తం చేయడంలో బీజేపీ దిట్ట అని వారు విమర్శించారు. ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిజెపి హటావో, దేశ్ కో బచావో నినాదంతో ఉద్యమాలకు కార్మిక వర్గం ప్రజలు రైతులు నిరుద్యోగులు సిద్ధం కావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, బూడాల రాములు, హనుమాండ్లు, నగేష్, వీరేశం, మునీర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో
# స్వీయ ఆత్మరక్షణపై శిక్షణ

(మొదటిపేజీ తరువాయి..)

దక్కించుకున్నారు. విజయవంతంగా కొనసాగిన ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు, శిక్షణ తరగతులు ముగిసిన మీదట అవార్డును ప్రకటిస్తూ జిల్లా జడ్జి సునీతా కుంచాలకు మెడల్ బహూకరించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు నమోదు కావడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖల తోడ్పాటుతో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వీయ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో నగరంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కేజీబీవీ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలలకు చెందిన హైస్కూల్ బాలికలు, ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినులతో పాటు న్యాయ, అటవీ, వైద్యారోగ్య, పోలీస్ తదితర శాఖలలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగినులు సైతం పాల్గొన్నారు. దీంతో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వేలాదిమందితో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, జిల్లా జడ్జి సునీతా కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు హాజరయ్యారు. ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు జరిగిన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా సాగింది. తైక్వాండో కోచ్ మనోజ్ పర్యవేక్షణలో విద్యార్థినులు, యువతులు ఎంతో అలవోకగా స్వీయ రక్షణ టెక్నిక్ లను ప్రదర్శిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, నేటి సామాజిక పరిస్థితుల్లో బాలికలు, మహిళలందరూ స్వీయ రక్షణ పద్ధతులను




నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉద్బోధించారు. శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని, అప్పుడే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోగలుగుతారని సూచించారు. ఇండియా లెవెల్ లోనే కాకుండా ఆసియా స్థాయిలో రికార్డు నెలకొల్పేలా బాలికలు, మహిళలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అందరి కృషి, అంకితభావంతోనే లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. శిక్షణలో ఉత్సాహవంతంగా పాల్గొన్న బాలికలందరు మునుముందు కూడా స్వీయ రక్షణను కొనసాగించే దిశగా కృషి చేస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా జడ్జి సునీతా కుంచాల మాట్లాడుతూ, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డును శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు, యువతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. మీ అందరి పట్టుదల, కృషితోనే ఇది సాధ్యమయ్యిందని అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు స్వీయ రక్షణపై అవగాహన కల్పించాలనే సదాశయంతో గత జనవరి 27 వ తేదీన మొదటగా 700 మంది బాలికలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఇప్పటివరకు 14 వేల మందికి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. తాజాగా నిర్వహించిన కార్యక్రమానికి కూడా తమ అంచనాలకు మించి విద్యార్థినులు, వివిధ శాఖల ఉద్యోగినులు హాజరై లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తోడ్పాటును అందించిన జిల్లా యంత్రాంగం, పోలీస్, తదితర శాఖల అధికారులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, స్వీయ రక్షణ పద్ధతులను నేర్చుకున్న వారు ఒక్కొక్కరు కనీసం మరో పది మందికి వాటిని నేర్పాలని, తద్వారా లక్ష మందికి పైగా స్వీయ రక్షణ శిక్షణ పొందినట్లు అవుతుందన్నారు. శిక్షణను నిలిపివేయకుండా మునుముందు కూడా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల విద్యార్థినులు, ఉద్యోగినులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

(మొదటిపేజీ తరువాయి..)

జరిగిన కార్యక్రమంలో సి.ఐ. మాట్లాడుతూ పాఠశాల విద్య అనేది మన జీవితంలో కీలకమైనదని ప్రపంచాన్ని పరిచయం చేసే ఉన్నత చదువులకు ఇది తొలి మెట్టులాంటిదన్నారు. విద్యార్థి దశలో నేర్చుకున్న క్రమశిక్షణ నడవడిక మరియు అలవాట్లు జీవితపర్యాంతం కొనసాగిస్తే సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతామన్నారు. పాఠశాల నుండి పోటీ ప్రపంచంలో అడుగిడుతున్న తరుణంలో భవిష్యత్తులో ఎదుర్కొనే ప్రవేశ పరీక్షలకు, పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలు, చెడు వ్యసనాలు, సెల్ ఫోన్ల దుర్వినియోగం లాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. దైనందిక జీవితంలో సైబర్ నేరగాళ్ళ ఆగడాలు, మాదక ద్రవ్యాల వినియోగం లాంటివి ఎక్కువ అవుతున్నాయని వాటన్నింటిని ఆలోచించి సమాజంలో మన ఆచరణ మనుగడ, ఉండాలన్నారు. డాక్టర్ మిల్క్ శ్రీకాంత్ రెడ్డి




మాట్లాడుతూ ఫలితాలు ప్రామాణికమైనవని, విషయ పరిజ్ఞానం అనేది స్పష్టతతో ఉండే అనుకున్న ఫలితాలు సాధించి కన్నవారి కలలను గురువుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ పౌష్టికమైన సమతుల్యతతో కూడిన ఆహారనియమాలను పాటిస్తూ నిద్రలేమి లేకుండా ఎలాంటి మానసిక ఒత్తిడులకు గురవకుండా ప్రశాంతంగా పబ్లిక్ పరీక్షలను రాయాలని తెలిపారు. యస్.ఐ. రమేష్ మాట్లాడుతూ మన పరిసరాలలో ఉన్న విలువలు, ఉన్నత స్థాయి మంచి హోదాలు గల వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని విభిన్నమైన దారులను ఎంచుకొని వినూత్నరీతిలో గల నూతన అవకాశాలను ఎంచుకునేలా పైచదువులను ఎంచుకోవాలన్నారు. గౌరవ అతిథులు స్కౌట్స్ %d% గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్ మరియు డి. టి. యఫ్. జిల్లా అధ్యక్షులు యం. బాలయ్యలు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల గురించి చక్కని అవగాహన కలిగేలా ప్రసంగాలు చేయనైనది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటికలు, సరదా ఆటలు ఆహుతులను పరవశింపజేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.

## మాక్లూర్ లో జీరో బిల్ పథకం ప్రారంభం

మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 03

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీరో బిల్ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టగా మాక్లూర్ మండల కేంద్ర పరిధిలో గృహ జ్యోతి పథకాన్ని కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం వలన ఎంతోమంది పేదవారికి లబ్ధి చేకూరుతుందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీరో బిల్ పథకం అమలు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు,మాజీ సర్పంచ్ రాజేశ్వర్,అరిఫ్,కిషన్,అలిం,ఏడి అశోక్,ఏఈ గోపి,లైన్ మెన్లు, తదితరులు పాల్గొన్నారు.



## న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ లో కొనసాగిన పల్స్ పోలియో కార్యాక్రమం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 03:** నిజామాబాదు నగరం వినాయకనగర్ లో గల న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ లో గల అంగన్వాడీ కేంద్రం లో 0-5 సంవత్సరాలు గల పిల్లలకు ప్రతి సంవత్సరం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి డాక్టర్ నజమతుల్లా పాల్గొని ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో చుక్కలు తమ పిల్లలకు విధిగా వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సరస్వతి, హెల్త్ సూపర్వైజర్ శాంతి కుమారి, జి ఎన్ ఎమ్ లు పుష్ప, అలివేలు చిన్నారులు పాల్గొన్నారు .

## నిండు జీవితానికి రెండు చుక్కలు

*- 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి...*



**రుద్రూర్, మార్చ్ 3 (ప్రజా జ్యోతి) :** 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. అయోషా సిద్ధిఖ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగాణంలో, ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్వాడీ సెంటర్లలో పోలియో బూత్ లను ఏర్పాటు చేశారు. మార్చ్ 3 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4వ, 5 వ తేదీలలో అంగన్వాడీ, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలలో పోలియో వ్యాధిని నిర్మూలించడానికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, ఏఎన్ ఎం గౌరీ, ల్యాబ్ టెక్నీషియన్ తరుణ్ అంగన్వాడీ టీచర్ రూప, ఆసుపత్రి సిబ్బంది డా. రాఘువేంద్రరావు, ఆశా వర్కర్ భూలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలి

ముప్కాల్ : లి'పోలియో చుక్కల దినోత్సవం'ను పురస్కరించుకుని ఆదివారం రోజు ఉదయం ముప్కాల్ మండల కేంద్రంలో 'పోలియో వ్యాధి నివారణ' కోరకు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలను స్థానిక ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు..

లిఈ కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాయకుడు పద్మ-కిషన్, విద్యాధికారి డాక్టర్ రాకేష్, ఆరోగ్య శాఖ సిబ్బంది సీహెచ్వో యం.మనీషా, ఏఎన్ఎం పి.పద్మ, ఆశ వర్కర్లు ఉమ, అమృత, అనిత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## కారు బైకు డి త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**సిరికొండ మార్చి 3 ప్రజా జ్యోతి శ్రీనివాస్** మండలంలోని తాళ్ల రామడుగు సమీపంలోని రామాలయం వద్ద మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హెచ్ఎఫ్ డీలక్స్ బ్రీజా ప్రమాదంలో ఆరు నడుపుతున్న వ్యక్తి కుడి చేతి తీవ్రమైన గాయాలైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై జి రమేష్ అందించిన వివరాల ప్రకారం గడుకుల్ నుండి భీంగల్ వెళ్తున్న బ్రీజా కారు రాముడు గ్రామం వద్ద గల రామాలయం వద్ద కొండాపూర్ గ్రామానికి చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనదారుడు ఎదురుగా వస్తున్న బ్రీజా వాహనాన్ని ఢీకొనడంతో బ్రీజా వాహనం నడుపుతున్న డ్రైవర్ నవీన్ కు కుడి చేయి తీవ్ర గాయమైనట్లు ఆయన తెలిపారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.




## పడిలేచిన మర్రిచెట్టుపై పాట చిత్రీకరణ...!!!!

**ముప్కాల్, మార్చి 3, ప్రజా జ్యోతి,** ముప్కాల్ మండల కేంద్రంలోని పడిలేచిన మర్రిచెట్టు దేవస్థానం 'శ్రీ శివలింగేశ్వర స్వామి' ఆలయ ప్రతిష్ఠ గురించి తెలుగు రాష్ట్రాలకు తెలిసేలా ఆదివారం రోజు కళాకారుల చేత పాట చిత్రీకరణ చేపట్టారు. మండల కేంద్రానికి చెందిన పలువురు ప్రముఖులు ఇట్టి పాట చిత్రీకరణ కోరకు పాటుపడ్డారు. పాట చిత్రీకరణ కోరకు పాటుపడుతున్న వారిలో ఓ.రమేష్, ఉమేష్, రాంరాజ్, సతీష్ పలువురు ప్రముఖులు ఉన్నారు..



## నిండు జీవితానికి రెండు చుక్కలు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 03** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాక్లూర్ పరిదిలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ (NID-2024) కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాక్లూర్ పరిదిలో మొత్తం 0.5yrs టార్గెట్ పిల్లలు-4995 ఉండగా మొదటి రోజు అనగా తేది 03-03-2024 నాడు 4795 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగినది.(96%)ఇట్టి కార్యక్రమంలో 39 పోలియో చుక్కల కేంద్రాలు మరియు ఒక్క మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగినది.మొబైల్ టీమ్ ద్వారా హైరిస్క్ ఏరియాలైన ఇటుక బట్టీలు,కన్స్ట్రక్షన్ సైటులు సందర్శించి పోలియో చుక్కలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని WHO కన్సల్టెంట్ ప్రదీప్ మరియు అబ్జర్వర్ శ్రీకాంత్ పర్యవేక్షించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైద్యధికారి వెంకటేష్,CHO-ఆనంద్,మరియు వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది,ఆశా కార్యకర్తలు, మరియు వలింటర్లు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు,ప్రజా ప్రతినిదులకు దన్యవాదములు తెలిపారు.

## తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హమ్ ధన్ కు సన్మానించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు.



**(ప్రజాజ్యోతి, నిజామాబాద్)** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పిసిసి వైస్ ప్రెసిడెంట్ శ్ తాహిర్ బిన్ హమ్ ధన్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ గా నియమించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసీ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ నజీబ్ అలీ, సుమీర్ అహ్మద్, జావేద్ అక్రమ్ తదితర నాయకులు వున్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ

**మాక్లూర్,ప్రజాజ్యోతి మార్చి 03** మండలంలోని మాదాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఎంపిడిఓ క్రాంతి ప్రారంభించారు.పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి,పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ మండలంలో ఉన్న సున్నా నుంచి ఐదు సంవత్సరాల లోపు 4995 పిల్లలు ఉన్నట్లు గుర్తించటం జరిగిందని చెప్పారు. మొత్తం ముప్పై తొమ్మిది గ్రూపులుగా ఏర్పడి పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని అన్నారు.నేటి నుంచి ఈ నెల 5వ,తేదీ వరకు పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని,నేడు పోలియో చుక్కలు వేయించుకొని వారికి ఇంటింటికి తిరుగుతూ రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఒక్కరూ కూడ పోలియో చుక్కల మందు ఖచ్చితంగా వేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,తో పాటు అంగన్వాడి,ఆశ వర్కర్లు,కార్య కర్తలు,పాల్గొన్నారు.




## మిత్రుడి కూతురి పెళ్ళికి ఆర్దిక సహాయం



**బోధన్ ,,మర్చ్3(ప్రజా జ్యోతి )** బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన పర్వయ్యా -కళావతి దంపతుల కూతురు శిరీష వివాహం సందర్భంగా ఆదివారం 1984- 85 ఎస్సెస్సీ బ్యాచ్ క్లాస్ మెంట్స్ లు కలిసి స్నేహితుని కూతురి పెళ్లికి 78,800/- ల ఆర్థిక సహాయం అందించారు. స్నేహితుడు నిరుపేద కుటుంబం కావడంతో ఆయన ఇబ్బందులు గ్రహించి స్నేహితుడి కూతురి పెళ్లికి తమవంతుగా తక్షణ సహాయం అందించాలని సంకల్పించి తక్షణమే 78,800/-లు సేకరించి అందించారు.అలాగే నగదుతో పాటు పెళ్లికి సరిపడా బియ్యం, పప్పులు అందించారు. తన చిన్ననాటి స్నేహితులు తన కూతురు పెళ్ళికి నగదు ఆర్థిక సహాయం, నిత్యసర సరుకులు అందించి ఆదుకోవడంతో పరువయ్యా - కళావతి దంపతులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాల కిషన్(కిషన్ ఆర్ట్స్), ముక్క శ్రీనివాస్, దాసరి వెంకటేష్, కేతావత్ బిల్లు సింగ్, త్రినాధం, సల్ల రాజేశ్వర్ రెడ్డి, గాండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు ప్రతి ఒక్కరూ పల్స్ పోలియోలియో చుక్కలు వేయించుకోవాలి.



**కోటగిరి, మార్చి 3, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని గ్రామ చావిడి లో పల్స్ పోలియో సెంటర్లో ఆదివారం కోటగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్స్ పోలియో కేంద్రానికి హాజరై ప్రారంభించారు 0బి 5 సంవత్సరాల పిల్లలకు మధ్యాహ్నం వరకు 112 పిల్లలకు వేయడం జరిగిందని ఆశా కార్యకర్త సుజాత, అంగన్వాడి టీచర్ సావిత్రి తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలు ప్రతి ఒక్కరు పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని ఆమె తెలిపారు మూడు రోజుల వరకు ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్దేశాయి, ఎంపిటిసి కొట్టం మనోహర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ , బర్ల భూమయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.